

9 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

గాంధారి, జూన్ 6(ఆంధ్రజ్యోతి): గత మార్చి నెలలో ఇంటర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్‌లకు గైర్హాజరైన విద్యార్థులకు ఈనెల 9న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం తెలిపారు. ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ జూన్ 10 ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ విద్య పరీక్షలో గైర్హాజరైన విద్యార్థులకు జూన్ 11 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కళాశాలలోనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు.



దోమకొండలో గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సీతారాంపూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా..!

కామారెడ్డి టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మరో 6 రోజుల్లో వేసవి సెలవులు ముగిస్తుండడంతో విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలల పునఃప్రారంభంపై రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో తిరుగుతూ విద్యార్థులను బడిలో చేర్పించేందుకు చర్యలు చేపట్టనున్నారు. గతేడాది పాఠశాలలు సాధించిన విజయాలను చూపిస్తూ ప్రైవేట్‌కు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ప్రోత్సహించాల్సి ఉంది. అయితే ఇప్పటికే ప్రైవేట్ యాజమాన్యాలు గ్రామాల్లో అడ్మిషన్ల ప్రక్రియ షురూ చేశారు. ప్రభుత్వం బడుల్లో మాత్రం ఏటా విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు నామ మాత్రంగానే కార్యక్రమాలు చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారు. ఈ సారైన పూర్తిస్థాయిలో పిల్లలను బడిలో చేర్పిస్తారా అనేది వేచి చూడాలి.

- ప్రారంభమైన బడిబాట
- అన్నిగ్రామ పంచాయతీల్లో గ్రామసభల ఏర్పాటు
- పాఠశాలల్లో సన్నాహక కార్యక్రమాలు
- 6 నుంచి 19 వరకు స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్
- ప్రభుత్వ పాఠశాలల్లో వసతులపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన
- పలు ప్రాంతాల్లో ఇప్పటికే చేపట్టిన ముందస్తు బడిబాట
- ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం
- గతేడాది ప్రభుత్వ బడులు సాధించిన విజయాలపై అవగాహన
- పెద్దఎత్తున విద్యార్థులను చేర్పించేలా కసరత్తు

ప్రారంభమైన బడిబాట

బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సైతం జిల్లా విద్యాశాఖాధికారులకు అందింది. శుక్రవారం గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అవగాహన కల్పించారు. 7న ప్రతీ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బడీడు పిల్లల వివరాలు సేకరించాలి. 8 నుంచి 10వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ప్రచారం నిర్వహించాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టర్‌లు అతికించి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలి. పాఠశాలల్లో ప్రత్యేక అవసరాల పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించేందుకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు చేపట్టాలి. 12న అమ్మ ఆదర్శ బడుల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రారంభించనున్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్ పంపిణీ చేసి స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేపట్టాలి. 13న సామూహిక అక్షరాభ్యాసం, గ్రామసభ నిర్వహించనున్నారు. 16న ఫౌండేషన్ లిటరసి అండ్ న్యూమరిసి (ఎఫ్ఎల్ఎన్) లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం దినోత్సవం జరుపనున్నారు. అన్ని తరగతి గదుల్లో సబ్జెక్టుల వారీగా అభ్యాసన సామర్థ్యాలకు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించనున్నారు. పిల్లలు రూపొందించిన వివిధ చార్టులతో గదులను అలంకరించనున్నారు. చదవడం, గణిత సంబంధిత అంశాలపై ఎఫ్ఎల్ఎన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. 17న సమీకృత విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహిస్తారు. బాలికల వివాహాలు, చిన్నారులపై వేధింపులపై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలి. 18న తల్లిదండ్రులను, గ్రామస్థులను ఆహ్వానించి తరగతి గదుల డిజిటలైజేషన్ ఇతర ఆధునికీకరణ సౌకర్యాలు చూపించాలి. 19న బడిబయట కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు.

పలుచోట్ల ముందస్తు బడిబాట

జిల్లాలో ప్రతిఏటా మే చివరి వారం నుంచి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టేవారు. కానీ ఈసారి పలు చోట్ల ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని పలు పాఠశాలల్లోని సిబ్బంది చేపట్టారు. ప్రతీసారి పాఠశాలలు ప్రారంభమైన తర్వాత విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినా అంతంత మాత్రంగానే విద్యార్థులు చేరుతున్నారు. ఇలాంటి పరిస్థితులను దూరం చేసేందుకు పలుచోట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలల తరహాలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న పలు అంశాలను వివరిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో ఇప్పటికే పలువురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులు సన్నద్ధం చేశారు. ఈ సంవత్సరం ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి మార్కులు రావడంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరిస్తూ సాధ్యమైనంత వరకు ఆ ప్రాంతంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేవిధంగా చర్యలు చేపడుతున్నారు.

ఆచరణలో కనిపించని బడి బయట పిల్లల చేరికలు

పాఠశాలలు పునఃప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ బడి బయట ఉన్న పిల్లల సంఖ్య రోజురోజుకూ పెరుగుతునే ఉంది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్, ఇతర ప్రాంతాలతో పాటు చెత్తకుప్పల వెంట, హోటళ్లు తదితర ప్రాంతాల్లో పిల్లలు కనిపిస్తూనే ఉన్నారు. బడిబయట పిల్లల్ని బడిలో

(మిగతా 8వ పేజీలో)



హోంగార్డులకు సూచనలు చేస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

79 మంది హోంగార్డుల బదిలీ

కామారెడ్డి టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే పోలీసుస్టేషన్ లేదా వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 79 మంది హోంగార్డులను బదిలీ చేసినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు చేపట్టామని తెలిపారు. హోంగార్డులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీసుస్టేషన్‌లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా స్వయంగా ఆఫీసుకు వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీసు ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని తెలిపారు. హోంగార్డులను ఎంవీసెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూకోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని, వారు తమకు కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకుబ్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐలు నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్థులు

నర్వలో పెద్దమ్మకు బోనాలు

మహమ్మద్‌నగర్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలం నర్వ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలను మహిళలు సమర్పించారు. డీజే నృత్యాలతో బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



స్థలం అనువుగా లేకున్నా ఆసుపత్రి నిర్మాణం!

- దోమకొండ మండల కేంద్రానికి దూరంగా స్థలం ఎంపిక
- వేరే స్థలం పరిశీలించాలని ఉన్నతాధికారులకు విన్నపాలు

7

డబుల్‌కు ట్రబుల్..!

- నిధులు విడుదల కాక నిలిచిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు
- రైతునగర్‌లో లబ్ధిదారుల ఎదురు చూపులు



బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

- డీఈవో రాజు



పాల్వంచ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో రాజు

మాచారెడ్డి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి ఆ విద్యార్థుల వద్దకు పాఠశాల ఉపాధ్యాయులు వెళ్లి తల్లిదండ్రులతో విద్యార్థులతో మాట్లాడి బడిలో చేర్పించే విధంగా చూడాలన్నారు. బడిబాట కార్యక్రమంలో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. గ్రామంలోని ప్రతీ విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి చదివిస్తామని గ్రామస్థులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రావు, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ రవీందర్, ఎంఈవో శ్రీరాం మనోహర్‌రావు, గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూ భారతిలో సమస్యలను పరిష్కరించుకోవాలి

- ఆర్డీవో వీణ



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డీవో వీణ

రామారెడ్డి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి ద్వారా రైతులు, ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కామారెడ్డి ఆర్డీవో కె.వీణ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారంపై శుక్రవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్ఠాత్మకంగా భూ భారతి సర్వే ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తులు ప్రజల ద్వారా 77 స్వీకరించినట్లు వివరించారు. ఇలాంటి పొరపాట్లు లేకుండా అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి తహసీల్దార్ ఉమాలత, డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికాంత్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, మాజీ సర్పంచ్ లింగాపురం శంకర్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్నాం : షబ్బీర్‌అలీ



భిక్కనూరులో ఇంటి మంజూరు పత్రాలను అందజేస్తున్న షబ్బీర్‌అలీ

భిక్కనూరు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేసి పలువురి ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు మడమ తిప్పదని, హామీ ఇస్తే తప్పకుండా నెరవేర్చుతుందన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇంటిని కట్టివ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతీ నియోజకవర్గానికి 3 వేలు మంజూరయ్యాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడంతో పాటుగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ సకాలంలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు షబ్బీర్‌అలీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇంద్రకరణ్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

113 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

కామారెడ్డి టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ పోలీసు సిబ్బంది దాడులు చేసి ఒక డీసీఎం వాహనాన్ని, అందులో ఉన్న 113 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న వ్యక్తిని విచారించగా అతని పేరు షేక్ అర్బజ్ అని తెలిపాడు. జగిత్యాల పట్టణానికి తరలిస్తున్నట్లు తెలిపారు. బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించగా వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.



పోలీసులు పట్టుకున్న వాహనం (ఇన్‌సెట్‌లో) పీడీఎస్ బియ్యం

త్యాగాలకు ప్రతీక బక్రీద్

- నేడు బక్రీద్ పండుగ
- ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక నమాజ్ ప్రార్థన కోసం ముస్తాబైన ఈద్గాలు

నాగిరెడ్డిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): త్యాగానికి ప్రతీకగా ఈద్-ఉల్ -అజ్హా (బక్రీద్) పండుగను శనివారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం జిల్హజ్జా మాసంలోని పదవ తేదీన ముస్లింలు బక్రీద్ పండుగ వేడుకలను జరుపుకుంటారు. బక్రీద్ పర్వదినం రోజున నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోని పొలిమేరల్లో ఉన్న ఈద్గాల వద్దకు వెళ్లి వందలాది మంది ముస్లింలు ఒకే చోట చేరి సామూహిక ఈద్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేస్తారు. ఈద్గాలకు వెళ్లలేని వారు ఆయా మసీదుల వద్ద ఈద్ నమాజ్ ప్రార్థనలు చేస్తారు. బక్రీద్ పండుగ రోజున ముస్లింలు ఉదయాన్నే వేకువ జామున లేచి గుసుల్ స్నానం ఆచరిస్తారు. ప్రతీ ముస్లిం ఇంట్లో ఉదయం నుంచి పండుగ సందడి మొదలవుతోంది. నూతన వస్త్రాలు ధరించి సుగంధ ద్రవ్యాలు చల్లుకొని, కళ్లకు సుర్మా పెట్టుకుని, తలకు టోపీ ధరించి ముస్లింలు ప్రార్థనలకు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ఈద్ నమాజ్ చేస్తారు. మత గురువులు, ఇమాంలు ప్రత్యేక నమాజ్ చదివిస్తారు. అనంతరం సర్వ మానవాళిపైన కరుణ, దయ చూపాలని, అందరినీ ఆనందంగా, సుఖ, సంతోషాలతో ఉంచాలని, ప్రతి ఒక్కరి కష్టాలను తొలగించాలని, అనారోగ్యంగా ఉన్న వారందరికీ ఆరోగ్యవంతులుగా చేయాలని, నరకం నుంచి విముక్తి కలిగించాలని, స్వర్గాన్ని ప్రసాదించాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తారు. నమాజ్ ప్రార్థనల అనంతరం కుల మతాలకు అతీతంగా ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెబుతారు.

బక్రీద్ ప్రాముఖ్యత

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ ముస్లింలందరూ అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం జంతువులను ఖుర్బానీ ఇస్తారు. హజ్ యాత్ర కూడా ఇదే సమయంలో ప్రారంభమవుతోంది. దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాంకు చాలా సంవత్సరాల వరకు సంతానం కలగదు. వయస్సు బాగా పెరిగిన తరువాత అల్లాహ్ దయ వల్ల అతనికి ఒక కుమారుడు జన్మిస్తాడు. అతనికి ఇస్మాయిల్ అని నామకరణం చేస్తారు. అల్లాహ్ హజ్రత్ ఇబ్రహీం భక్తిని పరిరక్షించడానికి తన ముద్దుల కుమారుడు ఇస్మాయిల్‌ను తన కోసం త్యాగం (ఖుర్బానీ) చేయాలని ఇబ్రాహీంను అల్లాహ్ ఆదేశిస్తాడు. అల్లా ఆజ్ఞ ప్రకారం తన కుమారుడు ఇస్మాయిల్‌ను ఖుర్బానీ ఇచ్చేందుకు ఇబ్రాహీం సిద్ధమై ఇస్మాయిల్‌ను ఖుర్బానీ ఇస్తున్న సమయంలో అల్లాహ్ మహిమ వల్ల కుమారుడు ఇస్మాయిల్ పక్కకు నెట్టబడి, అతని స్థానంలో స్వర్గం నుంచి వచ్చిన ఒక గొర్రె పోతు ఖుర్బానీ కాబడుతుంది. అల్లాహ్ పెట్టిన పరీక్షలో దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం నెగ్గుతారు. బక్రీద్ పండుగ సందర్భంగా మేకలు, గొర్రెలు, ఎద్దులు ఇతర జంతువులను ముస్లింలు ఖుర్బానీ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఆర్థికంగా ఉన్న ప్రతీ ముస్లిం బక్రీద్ పండుగ రోజు జంతువులను ఖుర్బానీ ఇస్తారు. ఖుర్బానీ ఇచ్చిన జంతువు మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని నిరుపేదలకు, రెండో భాగాన్ని బంధువులకు పంచి మూడో భాగాన్ని ఖుర్బానీ ఇచ్చిన కుటుంబ సభ్యులు వాడతారు. అందుకే బక్రీద్ పండుగను ఖుర్బానీ పండుగగా వ్యవహరిస్తారు.

ఈద్ నమాజ్ కోసం ముస్తాబైన ఈద్గాలు

బక్రీద్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనల కోసం ఉమ్మడి జిల్లాలోని ఈద్గాలన్నీ ముస్తాబయ్యాయి. ఈద్గాల్లో ఒకేసారి వందలాది మంది ముస్లింలు కలిసి బక్రీద్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేయనుండటంతో ఈద్గాలను శుభ్రం చేసి సిద్ధం చేశారు. ఈద్గాల వద్ద నీడ కోసం ప్రత్యేకంగా టెంట్లు వేశారు. తాగునీటి సౌకర్యం కల్పించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా జరుపుకునేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈద్గాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పండుగ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఈద్గాలకు వెళ్లి ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతారు.



కలిగోట్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జక్రాన్‌పల్లి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలిగోట్ గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2020-21 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలు జ్ఞాపకం చేసుకొని ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రాజేందర్, ఐగ్రివచారి, రాజన్న, గంగాదర్‌లను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



అక్షయ (ఫైల్)

జక్రాన్‌పల్లి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): భర్త వేధింపులు తాళలేక మండలంలోని బాలనగర్ గ్రామానికి చెందిన గుంజె అక్షయ (19) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మాలిక్ రెహ్మాన్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బాల్‌నగర్‌కు చెందిన వెంకట్‌కు కూతురు గుంజె అక్షయను ఏప్రిల్ 30న నిజామాబాద్‌లోని నాగారంనకు చెందిన పల్లపు సునీల్ అనే వ్యక్తితో వివాహం జరిగిందని తెలిపారు. ఆమె పెళ్ళైన వారం రోజుల నుంచి భర్త సునీల్ భార్య అక్షయని శారీరకంగా వేధించడంతో పుట్టింటికి వచ్చిందని తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆమె ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఎస్సై తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి గుంజె వెంకట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

రెంజల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనేపల్లి గ్రామానికి చెందిన పాముల సాయిలు(50)అనే వ్యక్తి చేపలు పట్టడానికి వెళ్లి మృతిచెందాడని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కూనేపల్లి గ్రామానికి చెందిన పాముల సాయిలు గ్రామంలోని చెరువులో చేపలు రోజుమాదిరిగా చేపలు పట్టేందుకు వెళ్తుండేవాడని, శుక్రవారం ఉదయం 5గంటల ప్రాంతంలో గ్రామంలోని రేకుల చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చేపల వల చుట్టుకుని చెరువులో మునిగి చనిపోయాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య పాముల ఇంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మునిపల్లిలో రేషన్ డీలర్‌పై దాడి

జక్రాన్‌పల్లి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మునిపల్లి గ్రామంలో రేషన్ డీలర్ గణేష్, హెల్పర్ అన్విత్‌నాయక్‌పై శుక్రవారం దాడి చేసిన నునవత్ వెంకటేష్‌పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో రేషన్ డీలర్లు ఫిర్యాదు చేశారు. రేషన్ డీలర్‌పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రేషన్ డీలర్లు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోలేనిపక్షంలో రేషన్ షాపులను బంద్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు శేఖర్, రాజేశ్వర్, గంగారాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాన్కంపేట్‌లో సీసీ కెమెరాల చోరీ

వేల్పూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): జాన్కంపేట్ గ్రామంలోని ఐబీసీ చర్చిలో సీసీ కెమెరాలు చోరికి గురైనట్లు పాస్టర్ నోవా తెలిపారు. చర్చిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఆయన తెలిపారు. చోరీ విషయం వేల్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా క్లూజ్‌టీం సభ్యులు చర్చివద్దకు చేరుకొని ఫ్రింగర్‌ప్రింట్ తీసుకున్నట్లు వారు తెలి పారు.

ఇసుక తరలిస్తున్న మినీ టిప్పర్ పట్టివేత

కోటగిరి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కోటగిరి శివారులో శుక్రవారం ఉదయం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మినీ టిప్పర్‌ను కోటగిరి ఎస్ఐ సునీల్ పట్టుకున్నారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్ఐ వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ రఫీక్‌తో పాటు ఓనర్ లతీఫ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఆలూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో శుక్రవారం పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్దనుంచి 18 వేల 830 రూపాయలు స్వాదీనం చేసుకున్నట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. నగదుతో పాటు ఐదు సెల్‌ఫోన్‌లు, మూడు మోటర్ బైక్‌లు స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

కమ్మర్‌పల్లి మే 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఆర్ నగర్ మాజీ సర్పంచ్ అమరగోని రోజా భర్త మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సదాశివ్ గౌడ్ ను బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనకు ఇటీవల కంటిశస్త్రచికిత్స జరుగడంతో ఎమ్మెల్యే పరామర్శించి అరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వీడీసీలు తమ విధానాలను మార్చుకోవాలి

ఆర్మూర్ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): వీడీసీలు గ్రామాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్, బి. దేవరాములు అన్నారు. కొలిప్యాక వీడీసీ సభ్యులపై కోర్టు విధించిన శిక్ష చూపి తమ ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు ఎం.ముత్తెన్న, బి.కిషన్, యు. రాజన్న పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

రెంజల్,జూన్6(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళ్యాపూర్ గ్రామానికి చెందిన మహిళ (22) అదృశ్యమైనట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. మహిళ డిగ్రీ పూర్తి చేసుకుని ఇంట్లో ఉంటుందని గురువారం 11 గంటల సమయంలో నిజామాబాద్‌లో గల ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు వెళ్లి స్కాలర్ షిప్ డబ్బులు తీసుకువస్తానని వెళ్లి రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల ఇళ్లలో ఆచూకీ కోసం వెతకగా ఆచూకీ దొరకకపోవడంతో శుక్రవారం తండ్రి హన్మాండ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

యువకుడు...

ఎడపల్లి : మండల కేంద్రానికి చెందిన గట్టుపల్లి సాయికుమార్ (27) అదృశ్యమైనట్టు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గట్టుపల్లి సాయి కుమార్ తన చదువుకు తగ్గట్టుగా ఉద్యోగం దొరకకపోవడంతో గత సంవత్సరం నుంచి ఇంట్లోనే ఉంటూ, తనలో తానే కుమిలిపోయేవాడన్నారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళిన తాను నేటి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆతని భార్య గట్టుపల్లి ఆద్రిక శుక్రవారం ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



పచ్చలనడ్కుడలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



తిమ్మాపూర్‌లో ఊరేగింపు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



హసాకొత్తూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు గ్రామస్థులు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

● రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

వేల్పూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేయడానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని దానికి అనుగుణంగా పాఠ శాలల్లో విద్యార్థుల నమోదును పెంచి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పచ్చల నడ్కుడ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు అన్ని రకాల నైపుణ్యాలను సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా విద్య బోధన అందుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం ద్వారా అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం దానికి పేయింటింగ్ పనులతో పాటు మరికొన్ని మరమ్మ తులను వేసవి సెలవుల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాలకు రెండు టాయిలెట్స్ యూనిట్లు మంజూరు చేశామని వాటి పనులు త్వరలోనే మొదలు పెట్టడం జరుగు తుందన్నారు. పాఠాశాలకు అవసరమైనటువంటి అన్నిరకాల మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ వంతు కృషి చేస్తాన న్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యా యులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం గంగనర్సయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మేతరి మల్లేష్, విడిసి సభ్యులు, పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో బడిబాట

మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి తమ్మిరెడ్డి గ్రా మంలో విద్యార్థులు అంగన్‌వాడి కార్యకర్తలతో ఊరేగింపుగా తిరిగి పిల్లల తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలల్లో గల సదుపాయాల గురించి వివరించారు. బడిఈడు పిల్లలు అందరూ ప్రభుత్వ బడులలో చేరాలని తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలల్లో సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత లేదని, క్రమశిక్షణతో గల విద్యను అందిస్తామని వివరించారు.

కోనాపూర్‌లో బడిబాట కరపత్రాల ఆవిష్కరణ

కమ్మర్‌పల్లి: మండంలోని కోనాపూర్ ఉన్నత పాఠశా తరఫున ప్రచురించిన కరపత్రాలను మండల తహసీల్దార్ జి.ప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాశాలలకు ధీటుగా విద్యాబోదన అందిస్తున్నాయని, ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూపదుస్తులు మధ్యాహ్న బోజనం, డిజిటల్ విద్యాబోదన, బాలికల ఆత్మరక్షన నిమిత్తం కరాటే తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రత్యేక బోదన, ట్రిబుల్ ఐటీలో వేయిటేజ్ మార్కులు కార్పోరెట్ కళాశాలల్లో ప్రవేశాలు సైన్స్, గణిత ల్యాబ్‌లు దూర ప్రాంత విద్యార్థులకు రవాణ బత్యం తదితర సౌక ర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయిలో నివాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు చౌడారపు రాంప్రసాద్, శేఖర్, ఆర్ఐ శరత్, సింగిల్ విండో చైర్మన్ బడాల రమేష్, కాంగ్రెస్ నాయకులు చిన్నోల్ల రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్యా బోధన: తహసీల్దార్

ఏర్గట్ల: ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేస్తున్నారని తహసీల్దార్ మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గు మ్మిర్యాల్ గ్రామంలో బడిబాటలో భాగంగా పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బాటలో భాగంగా విద్యార్థుల సంఖ్య పెంచి, తల్లిదండ్రులు ఆశించిన స్థాయిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని సూచించారు. ఎంఈవో ఆనంద్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హసాకొత్తూర్, చౌట్‌పల్లిలలో..

కమ్మర్‌పల్లి: గ్రామాల్లో తల్లిదండ్రులు గ్రామస్తులు తమతమ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని కమ్మర్‌పల్లి మండల విద్యాధికారి ఎస్.ఆంధ్రయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని హసాకొత్తూర్‌లో, చౌట్‌పల్లి గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణతతో పాటు ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల వివరాలతో కూడిన కరపత్రాలను గ్రామంలో ర్యాలీగా వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్, వీడీసీఅధ్యక్షుడు కిషన్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు పద్మా రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్: మండలంలోని చేపూర్, పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రతీఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు చేతనకుమారి, శ్రీనివాస్, అమ్మ ఆదర్శపాఠశాల పాఠశాల కమిటి చైర్మన్‌లు మినుగు శిరీష, పర్విన్ సుల్తానా, పంచాయితీ కార్యదర్శి హరీష్‌రెడ్డి, విడిసి అధ్యక్షుడు శ్రీకాంత్, కోశాధికారి రంజిత్, పెర్కిట్ విడిసి అధ్యక్షుడు రాజు, కార్యదర్శి నచ్చు గంగాదర్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలలో బడిబాటపై గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ బడిబయట, అంగన్‌వాడి కేంద్రా ల పిల్లలను బడిలో నమోదు చేసి చేర్పించాలన్నారు.

కోటగిరి : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధనతో పాటు అన్ని రకాల సదుపాయలు ప్రభుత్వం కల్పిస్తుందని పొతంగల్ ఎంఈవో లోల శంకర్ పేర్కొన్నారు. పొతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

రెవెన్యూ సదస్సును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



జన్నేపల్లిలో రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్

నవీపేట,జూన్6(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లి, అభంగపట్నంలలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. జన్నేపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. రైతుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, నాయబ్ తహసీల్దార్ రంజిత్ తదితరులున్నారు.

మోర్తాడ్ : మండలంలోని పాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సును ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ సందర్శించారు. రెవెన్యూ సదస్సులో భూసమస్యల పరిష్కారం కోసం రైతులు 58 దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐ రంజిత్‌కుమార్, సర్వేయర్ నాగేష్, ముక్రం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముప్కాల్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో నాలుగో రోజు ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. కార్యక్రమంలో ముప్కాల్ తహసీల్దార్ ముతాంజుద్దిన్, అధికారులు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండలంలోని కొత్తపల్లి, వాడి గ్రామాలలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపరమైన ఎటువంటి సమస్యలున్న ఈ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఉన్నతాధికారులకు నివేదిస్తు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వాడిలో గ్రామలో 9, కొత్తపల్లి ఎస్ 4 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, రెవెన్యూ సిబ్బంది మహేష్, శేఖర్, అలేఖ్య, శ్రీనివాస్, శారా, ప్రజ్ఞ, ఉమ, తులసినాయక్ పాల్గొన్నారు.

కోటగిరి : భూభారతి చట్టంతో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పొతంగల్ తహసీల్దార్ గంగాధర్ పేర్కొన్నారు. కోటగిరి ఉమ్మడి మండలంలోని సుంకిని, రాంపూర్ గ్రామాలలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హన్మంతు, ఉప తహసీల్దార్‌లు అజీజ్, మధు, మాజీ సర్పంచ్‌లు మాధవరావు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : రైతుల భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని, సదస్సులో రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ కిరణ్మయి అన్నారు. శుక్రవారం మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, తహసీల్దార్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మంగల్‌పాడ్ గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించామని, భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాద్రి పేర్కొన్నారు. మంగల్‌పాడ్ గ్రామంలో సుమారు 33కి పైగా వివిధ రకాల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యను పరిష్కరిస్తామని ఎడపల్లి తహసీ ల్దార్ వెల్లడించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్‌లు అనూష, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బ్రాహ్మణ్‌పల్లి గ్రామ రైతులు తదితరులున్నారు.

కమ్మర్‌పల్లి : రైతులు తామ వ్యవసాయ భూములకు సంబంధించి ఎదుర్కొటున్న సమస్యలు ఏవైన తగు అధారాలతో (దస్తావేజులతో) దరకాస్తులు సమర్పిస్తే సత్వర పరిష్కారం అవుతాయని కమ్మర్‌పల్లి తహసీల్దార్ జి ప్రపాద్ అన్నారు. కార్యక్రమంలో కోనాపూర్ సొసైటీ చైర్మన్ బడాల రమేష్, చిన్నోల్ల రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు టేకుల సంజీవ్, ఆర్ఐ శరత్, ఏఆర్ఐ ప్రదీప్ గ్రామ కాంగ్రెస్ నాయకులు చిన్నోల్ల రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు

ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మాక్లూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కోరారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలోని వంజరి సంఘం కమ్యూనిటి హాల్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా దినోత్సవం ప్రతీ గ్రామంలో జరిగేవిదంగా చూడాలని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మోదీ పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖార్జి బలిదాన్ జరుపాలని కాశ్మీర్ కోసం ప్రాణాలు అర్పించిన వారి పోరాటాలను ప్రజలకు వివరించాలని కోరారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను, విదానాలను ఎండకడుతూ రాబోయే 25 రోజులు ప్రణాళిక రూపొందించి గ్రామాలలో ఇట్టి కార్యక్రమాలను నిర్వహించే విదంగా పార్టీ కానాయకులు కార్యకర్తలను సమయాత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ కలిగోట గంగాధర్, జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంగాధర్, మండల శాఖ అధ్యక్షురాలు మమతరాజేశ్వరితో పాటు బొబ్బిలి రమేష్, అనీల్, గంగారెడ్డి, వడ్డెన్న, సత్యనారాయణగౌడ్, రత్నాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి, మే 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన 9 మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సుంకెట బుచ్చన్న పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బుచ్చిమల్లయ్య, సుంకెట శ్రీనివాస్, అజారోద్దీన్, జగదీశ్, సాయి, నాగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు. మండంలోని హసాకొత్తూర్‌లో బాదితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బాదిత కుటుంబాలకు అందజేశారు.

ఏర్గట్ల : మండల కేంద్రంలో శుక్రవారం గ్రామానికి మెరుగులతకు సీఎం రిలీఫ్ ఫండ్ 34వేలు మంజూరు కాగా ఆ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, బద్దం లింగారెడ్డి, ముస్కు మోహన్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఏర్గట్ల మే 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సోమ రాజేశ్వర్ తండ్రి ఇటీవల మృతిచెందగా శుక్రవారం మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట తాళ్ళరాంపూర్ సొసైటీ చైర్మర్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, బాలాజీ గౌడ్, క్యాతం సుభాష్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పోల్‌ట్యాక్స్‌ను రద్దు చేయాలని వినతి

నవీపేట, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు పోల్ టాక్స్‌ను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్వయం ఉపాధి కోసం తాము కేబుల్ ఆపరేటర్ వృత్తికి కొనసాగిస్తున్నామని, ప్రస్తుతం డీటీహెచ్‌ల ఏర్పాటుతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న పోల్ టాక్స్‌ను రద్దు చేయాలని వారు ఏడీఈను కోరారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం సభ్యులు ఎన్ఎన్ రెడ్డి, మహేందర్, చల్లా రవీందర్, శ్రీదర్, విజయ్ కుమార్, ప్రశాంత్, గంగాధర్, లక్ష్మణ్ తదితరులున్నారు.

వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలి : ఎంపీడీవో

భీమ్‌గల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీ డీవో సంతోష్ కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మేరకు శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భగా వసతి గృహంలో పరిసరాలను, విద్యార్థుల రూములను, వంట ప్రదేశాన్ని సందర్శించి లైట్లు, ఫ్యాన్లను పరిశీలించారు. హాస్టల్‌లో అపరిశుభ్రతకు తావివ్వకుండా పరిసరాలతో పాటు గదులు, మూత్రశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయించాలని తెలిపారు. ఎంపీడీవో వెంట వార్డెన్ శ్రీకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలి

వేల్పూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): అవసరం మేరకు పంటలకు రసాయనాలను వినియోగించాలని రుద్రూర్ వ్యవసాయ వరి, చెరుకు శాస్త్రవేత్తలు ఏ.కృష్ణచైతన్య, జె. సాయిప్రసాద్‌లు సూచించారు. శుక్రవారం వేల్పూర్ మండలం మోతె గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో వారు మాట్లాడారు. తక్కువ యూరి యా వాడుతూ పంటసాగు ఖర్చు తగ్గించాలని, భూసార పరిక్ష ఫలిత ఆధారిత ఎరువుల యాజమాన్యం చేపట్టాలన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి శృతి, మండల వెటర్నరి డాక్టర్ సంతోష్‌రెడ్డి, ఏఈవోలు ప్రశాంత్, తిరుమల, సాయిరామరాజు, షబ్బీర్, జగదీశ్వర్‌రెడ్డి, విడిసి సభ్యులు, గ్రామాభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి, సుస్థిర ఆదాయం పొందాలి

ఎడపల్లి : రైతులు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి సుస్థిర ఆదాయం పొందాలని అసోసియేట్ ప్రొఫెసర్ షహనాజ్ అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో ప్రాంతీయ చెరుకు వరి పరిశోధన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అసోసియేట్ ప్రొఫెసర్ షహనాజ్ మాట్లాడుతూ పొలంలో ఎకరాకు 5-6 లింగాకర్షక బుట్ట లను అమర్చడం. పసుపు, నీలం రంగు జిగురు అట్టలు ఎకరాకు 20 చొప్పున ఉంచు కొని పురుగు యొక్క ఉధృతిని తగ్గించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అదికారి జ్యోతి, రైతులు తదితరలు ఉన్నారు.

శ్మశాన వాటికకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్సీకి వినతి

నందిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ శ్మశాన వాటికకు నిధులు కేటాయించాలని కోరుతూ శుక్రవారం నిజామాబాద్ పట్టణంలోని ఆమె నివాసంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వినతి పత్రం అందజేశారు. తను ఇచ్చిన హామీ మేరకు రూ.15లక్షలు నిధులు కేటాయిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కవితను ఎంఎంసీ నూతన కమిటీ కార్యవర్గం సన్మానించారు. అనం తరం ఆమె సభ్యులకు కండువా వేసి సన్మానించారు. కార్యక్రమంలో నందిపేట ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులు శౌకతుల్ బారీ, మండల మాజీ కోప్షన్ సభ్యులు సయ్యద్ హుస్సేన్, ఎంఎంసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మగ్బూల్, ఉపాధ్యక్షులు సయ్యద్ ఖదీర్, షేక్ ఇమ్రాన్, సయ్యద్, సంయుక్త కార్యదర్శి ఫారూఖ్ ఖాన్ ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయం

కోటగిరి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పొతంగల్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శుక్రవారం పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా 11ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆయన పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

గ్రంథాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

రెంజల్,జూన్6(ఆంధ్రజ్యోతి): నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ పనులను వేగవంతం చేయాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి సూచించారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న నిర్మాణం పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ నిర్మాణ పనులను వేగవంతం చేస్తే గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు సరైన వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, సాయిబాబా గౌడ్, కుర్మె శ్రీనివాస్, రవి, శివ, సాయిలు తదితరులున్నారు.

'మరణానంతర సహాయం రూ.25 లక్షలకు పెంచాలి'

బోధన్‌రూరల్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): న్యాయవాదుల మరణ అనంతర సహాయం రూ.25లక్షలకు పెంచాలని తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రాములు మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. న్యాయవాదుల పరిరక్షణ హక్కుల చట్టం అమలులోకి తీసుకువచ్చిన చర్యల గురించి వివరించారు. న్యాయవాది మరణించినట్లయితే 25లక్షల పరిహారం సభ్యులకు ఇవ్వడంతో పాటు విశ్రాంత న్యాయవాదులకు వారి జీవితకాలంలోనే 25లక్షలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహ రెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్రంలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆలూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలంలోని మిర్ధాపల్లి గ్రామంలో ఆశ వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిం చారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నీటి తొట్టెలలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని, పరిసరా ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, ఈగలు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలిపారు.

బాల్కొండలో నిమిషాంబ దేవికి ఘనంగా పూజలు

బాల్కొండ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): బాల్కొండలో 523 సంవత్సరాల నుండి కొలువైఉన్న శ్రీనిమిషాంబ దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం చేసి, మహిళలు ఒడిబియ్యం అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆదిలాబాద్‌కు చెందిన రవి, పుష్ప, ప్రేమ్, సాయి, ప్రణయ్, సువర్ణ, శశిలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని ఆలయ పూజారి బి. కృష్ణరావు జోషి తెలిపారు.

కేంద్ర ఉపకార వేతనాలకు ఆరుగురు విద్యార్థుల ఎంపిక

కోటగిరి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నేషనల్ మిన్స్ కమ్ మెరిట్స్ స్కాలర్స్ షిప్ పథకానికి కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో శ్రీనివాస్ రావు తెలిపారు. ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలలో అభినందించారు. పాఠశాలకు చెందిన చరణ్, అంజలి, శ్వేత, అన్వేష్, ప్రజీత్, శ్రావణీలు ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షులు బర్ల సాయిలు, ఉపాధ్యాయులు గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



రైతునగర్‌లో నిలిచిన డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలు

డబుల్‌కు ట్రబుల్..!

- నిధులు విడుదల కాక నిలిచిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు
- రైతునగర్‌లో లబ్ధిదారుల ఎదురు చూపులు

బీర్కూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గానికి వేలాది డబుల్‌బెడ్ రూంలు మంజూరు అయ్యాయి. పేదలకు వేలాది నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఎన్నికలు రావడం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల బిల్లులు నిలిచిపోయాయి. దీంతో లబ్ధిదారుల పరిస్థితి గందరగోళంగా మారింది.

• రైతునగర్‌లో నిలిచిన ఇళ్ల నిర్మాణాలు

2023లో బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామానికి 24 డబుల్ రూమ్ ఇళ్లు మంజూరు అయ్యాయి. డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించడానికి గ్రామంలోని వాటర్ ట్యాంకు వద్ద ఎకరం మేరా స్థలాన్ని కేటాయించారు. 2023 జూన్‌లో ఇళ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభించారు. ఇందులో 12 ఇళ్లకు స్లాబ్‌లు వేశారు. మిగిలిన 12 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. పిల్లర్లు వేసి వదిలేశారు. బిల్లులు మంజూరు కాక పోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. దీంతో లబ్ధిదారుల సొంతింటి కలలకు బ్రేక్ పడినట్లయింది. రైతునగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 48మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయితే తమ సొంతింటి కల నెరవేరుతుందని భావించారు. కాని బిల్లులు మంజూరు కాక వారి ఆశలు ఆవిరయ్యాయి. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. బిల్లులు మంజూరు చేయించి ఇళ్ల పనులు పూర్తి చేయించి లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు స్థానిక నాయకులు తెలిపారు.



శివరాంమదిర్ రోడ్డు నుంచి ఆసుపత్రి స్థలానికి వెళ్లే దగ్గర మూలమలుపు



ఆసుపత్రికి ఎంపిక చేసిన స్థలం ఇదే..

స్థలం అనువుగా లేకున్నా ఆసుపత్రి నిర్మాణం!

- మండల కేంద్రానికి దూరంగా స్థలం ఎంపిక
- అత్యవసర వైద్యసేవలు పొందే ఆసుపత్రిని దూరంగా నిర్మించొద్దని ప్రజలు, మేధావుల అభిప్రాయం
- వేరే స్థలం పరిశీలించాలని ఉన్నాతాధికారులకు విన్నపాలు

దోమకొండ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): దోమకొండకు మంజూరైన 50 పడకల ఆసుపత్రిని మండల కేంద్రానికి దూరంగా నిర్మాణం చేపడుతున్నారని, ఉందని, ఆసుపత్రి నిర్మాణానికి అనువుగా లేదని మండల ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మరో స్థలాన్ని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. దోమకొండ మండల కేంద్రానికి ఇటీవల ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేసింది. అందుకు రూ.22 కోట్లు సైతం మంజూరు చేసినట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. అయితే ప్రస్తుతం దోమకొండలో ఉన్న 30 పడకల ఆసుపత్రి (సామాజిక ఆరోగ్య కేంద్రం) ప్రధాన రోడ్డు పక్కనే బస్టాండ్‌కు దగ్గరగా అందరికీ అందుబాటు ఉంది.

ఎంపిక స్థలంలో నిర్మాణం చేపడితే ప్రజలకు తిప్పలు

ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి ఎదురుగా బస్టాండ్ ఉండంటతో ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణులు, బాలింతలు ఆటోలు, బస్సులలో ఇతర గ్రామాల నుంచి వచ్చి బస్టాండ్ వద్ద దిగి ఆసుప్రతిలో చికిత్సలు తీసుకుంటున్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదం, ఇతర కారణాలతో ఆసుపత్రికి వచ్చేవారు అత్యవసర సమయంలో రోడ్డు పక్కనే ఉన్న ఆసుపత్రికి చేరుకుంటున్నారు. దోమకొండలో పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి రిఫర్ చేస్తే తిరిగి వెళ్లడానికి అనువుగా ఉంది. అయితే నూతనంగా ఎంపిక చేసిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణం బస్టాండ్‌కు దూరంగా ఉండటం, ఇరుకైన రోడ్డు ఉండటం, ప్రతీ సోమవారం వారాతంపు సంత ఆ రోడ్డులోనే కొనసాగడం లాంటివి జరుగుతుంటాయి. అత్యవసర సేవలు పొందాలంటే ప్రసుత్తం ఎంపిక చేసిన స్థలంలో నిర్మాణం చేపట్టడం సరికాదని పలువురు మేధవులు చర్చించుకుంటున్నారు.

ఆసుపత్రికి అనువుగా లేకున్నా స్థలం ఎంపిక

ప్రభుత్వం దోమకొండకు నిధులు మంజూరు చేసి 50 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని సంబంధితశాఖ అధికారులకు ఆదేశాలు జారీ కావడంతో ఆ శాఖ అధికారులు అగమేఘాలమీద స్థలం పరిశీలించారు. రెవెన్యూ అధికారులు సైతం అక్కడ ఆసుపత్రి నిర్మాణం చేపట్టేందుకు స్థలం అనువుగా లేకున్నా 1796, 1797 సర్వే నంబర్‌లో నాలుగు ఎకరాల స్థలం కేటాయిస్తున్నట్లు అధికారులు స్థలం చూపి చేతులు దులుపుకున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇతర శాఖ అధికార కార్యాలయాలకు అనువుగా ఉండేందుకు అక్కడ స్థలంలో నిర్మాణం చేపట్టావచ్చని కానీ అత్యవసరమైన చికిత్సలు అందించే ఆసుపత్రిని ప్రస్తుతం ఎంపిర చేసినచోట నిర్మాణం చేపట్టడం సమాంజసం కాదని పలువురు మాట్లాడుకుంటున్నారు.

అంబులెన్స్ వెళ్లాలన్నా అటంకాలే..

ప్రధాన రోడ్డు గుండా ప్రస్తుతం ఆసుపత్రికి స్థలం ఎంపిక చేసిన చోటికి వాహనాలు, అంబులెన్స్ వెళ్లాలంటే అంగడిబజార్ రోడ్డు రద్దీగా ఉంటుంది. రాబోయే రోజుల్లో సైతం ట్రాఫిక్ ఎక్కువగా ఈ రోడ్డు గుండానే పెరిగే అవకాశం ఉంది. శివరాంమందిర్ ఆలయం ఉత్సవాలు, సంత ఉన్న రోజుల్లో ప్రజల రద్దీ ఎక్కువగా ఉంటుంది. శ్మశాన వాటిక వెళ్లేందుకు కూడా ఎక్కువగా అంగడిబజార్ మీదుగా ప్రస్తుతం ఆసుపత్రికి స్థలం ఎంపిక చేసిన రోడ్డు గుండా ముత్యంపేట రోడ్డు వైపు శవయాత్రలు వేళ్తుంటాయి. అలాంటి సమయంలో సీరియస్‌గా ఉన్నటువంటి పెషేంట్లు ఆసుపత్రికి చేరుకోవాలంటే ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఉన్నాతాధికారులు పునరాలోచన చేసి కామారెడ్డి వెళ్లే మెయిన్ రోడ్డు వైపు స్థలం ఎంపిక చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రి ఇదే..



మాట్లాడుతున్న హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి

ధర్మమార్గం అనుసరించినప్పుడే జన్మ సార్థకం అవుతుంది

- భక్తిమార్గంతో మానసిక ప్రశాంతత మెరుగుపడుతుంది
- హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి

రెంజల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు దైవభక్తిని పెంపొందించుకుని ధర్మ మార్గాన్ని అనుసరించినప్పుడే జన్మ సార్థకం అవుతుందని హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలమంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలతో పాటు నవగ్రహాలు ప్రతిష్ఠించారు. మూడురోజులపాటు ఆలయంలో వేద పండితులు ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి చేతులమీదుగా విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకుని దైవమార్గంలో ప్రయాణించిప్పుడే జన్మ సార్థకం అవుతుందని అన్ని ధర్మాలలో కెల్లా హిందూ ధర్మరం పవిత్రమైందని హిందువుగా పుట్టినందుకు గర్వపడాలన్నారు. హిందూ ధర్మాన్ని ఆచరించి ధర్మానికి పాటుపడి ప్రతీఒక్కరు ధర్మ మార్గంలో పయనించిప్పుడే దేవుడు సేవతో పాటు దేశ సేవను కూడా కొనసాగించాలని అన్నారు. మానవ జీవితానికి భక్తి మార్గం అత్యంత ముఖ్యమైందని మానవ జీవితంలో దైవకార్యం ముఖ్య పాత్రని అన్నారు. ప్రతిఒక్కరూ ధర్మమార్గంలో ప్రయాణించి హిందూ ధర్మాన్ని ఆచరించాలన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే దైవభక్తిని అలవర్చాలన్నారు. కార్యక్రమంలో రామాలయ చైర్మన్ లచ్చావార్ నితిన్, కుర్మె సాయిలు, చంద్రశేఖర్, గంగారాం, గోపికృష్ణ, గోవర్ధన్, అనిల్, సంతోష్, సాయిలు, సాయికుమార్, బాలకృష్ణ, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ గర్భగుడిలో ప్రతిష్ఠించిన సీతారామ లక్ష్మణ విగ్రహాలు





వాహనాలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

బోధన్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

- 48 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు సీజ్
- బోధన్ ఏసీపీ శ్రీనివాస్

బోధన్ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో పోలీసులు శుక్రవారం సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 48 ద్విచక్ర వాహనాలతోపాటు రెండు ఆటోలను సీజ్ చేసినట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. సీపీ ఆదేశాల మేరకు అంబేద్కర్ కాలనీలోని ప్రతీఇంటిని తనిఖీ చేశామని, ఎలాంటి పత్రాలూ లేని 48 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దెఇంట్లో ఉన్నవారి ఆధార్ కార్డులను పరిశీలించామన్నారు. ఇళ్లలో వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించామన్నారు. అక్రమ కార్యకలాపాలకు కళ్లెం వేసేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. ప్రతీఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, రుద్రూరు సీఐ కృష్ణ, ఎస్‌ఐలు, ఎడపల్లి, రెంజల్, బోధన్ రూరల్, రుద్రూరు, వర్ని, కోటగిరిలతో పాటు 80మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కలగానే డిచ్‌పల్లి మున్సిపాలిటీ!

- ప్రతీసారి ఎన్నికల సమయంలో మున్సిపాలిటీ ఏర్పాటుపై ప్రకటనలు
- అధికారంలోకి రాగానే పట్టించుకోని రాజకీయ పార్టీలు



డిచ్‌పల్లి గుండా వెళ్తున్న 44వ జాతీయ రహదారి



మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ

డిచ్‌పల్లి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లిని మున్సిపాలిటీగా చేస్తామన్న ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల అనంతరం ఆ ఆ హామీని విస్మరిస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన పార్టీ ఆ హామీని నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తోంది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి ప్రధాన కేంద్రంగా ఉన్న డిచ్‌పల్లి మండల కేంద్రం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ తెలంగాణ యూనివర్సిటీతో పాటు, ఏడో పోలీస్ బెటాలియన్, సీఎంసీ మెడికల్ కళాశాల, ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలు, డిచ్‌పల్లి మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ , తో పాటు జాతీయ రహదారి 44కూడా మండల కేంద్రం గుండా వెళ్తుంది. ఇన్ని సౌకర్యాలు ఉండటంతో చుట్టూ పక్కల మండలాలతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన ప్రజలు తమ వ్యాపారాల రీత్యా డిచ్‌పల్లిలో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో రోజురోజుకు డిచ్‌పల్లి విస్తీర్ణం పెరుగుతుపోతోంది. అందుకు సరిపడా ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించాల్సిన పంచాయతీలకు సామర్థ్యం సరిపోకపోవడంతో ఇబ్బందులు ఎదురుఅవుతున్నాయి. విద్యాపరంగా డిచ్‌పల్లి ఒక హబ్‌గా ఏర్పాడింది. త్వరలోనే ఇక్కడ మెడికల్ కళాశాల రానుందని ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అన్ని రంగాల్లో ముందుకెళ్తున్న డిచ్‌పల్లిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సైతం జోరుగా సాగుతోంది. లేఔట్లు, వెంచర్‌లలో భారీగా డిమాండ్ ఏర్పడింది. జిల్లాకేంద్రానికి కూతవేటుదూరం ఉండటం అన్ని వసతులు డిచ్‌పల్లి ప్రాంతంలో ఉండటంతో జనాలు సైతం డిచ్‌పల్లిలో ఉండటానికి ఇష్టపడతున్నారు. డిచ్‌పల్లి మండలకేంద్రంతోపాటు నడిపల్లి, అమృతపూర్, సుద్దపల్లి, ఘన్‌పూర్, ఖిల్లా డిచ్‌పల్లి పోలీస్ క్యాంప్, ముల్లంగి ఇలా అన్ని గ్రామాలు కలిసినట్టుగానే ఇక్కడ ఉంటాయి. డిచ్‌పల్లిని మున్సిపాలిటీగా చేస్తే మరింత అభివృద్ధి చెంది ఇక్కడి ప్రజలకు మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని డిచ్‌పల్లి వాసులు కోరుతున్నారు. ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చొరవ తీసుకోవాలని ఆయన సైతం గతంలో ఇదే డిచ్‌పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేశారు. ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లి మున్సిపాలిటీ ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే..

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి క్రీడాకారుల ఎంపిక

సిరికొండ, జూన్6 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండలం తూంపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు బాలుర రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు నగేష్ తెలిపారు. తూంపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు నిజామాబాద్ సబ్‌జూనియర్ బాలుర హాకీ పోటీలను ఆర్మూర్‌లో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలలో మంచి ప్రతిభకనబర్చిన క్రీడాకారులలో తూంపల్లికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని వీడీ నగేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఈనెల 9 నుండి 11వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరుగనున్నాయని ఆయన తెలిపారు. తూంపల్లి క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి పూసల రాములు, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు, గ్రామస్థులు, విద్యార్థులను అభినందించారు. నిజామాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ విద్యార్థులు రాష్ట్రస్థాయి కాకుండా జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభకనబర్చాలని కోరారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విశాల్, లోకేష్, సిద్ధూ, భరత్, శివశాంత్, అఖిల్, జశ్వంత్, వర్షిత్, కళ్యాణ్ క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్ మెమోంటోలు ఇచ్చి అభినందించారు.

పేదలకు వరం.. సీఎంఆర్‌ఎఫ్!

- ప్రభుత్వ సాయం కోసం దరఖాస్తుకు ప్రత్యేక వెబ్‌సైట్ • ఖరీదైన వైద్యానికి ఎల్‌వోసీ ఆసరా • జుక్కల్‌లో ఇప్పటివరకు 2,334 మంది 5.38 కోట్ల సర్కారు ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు (ఫైల్)

మద్నూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం ఖరీదైనదిగా మారడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెనుభారమయ్యాయి. ఈ నేపథ్యంలో సీఎం సహాయ నిధి వారికి వరంల మారింది. ప్రాణాంతక, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు వైద్య సదుపాయం అందించేందుకు సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన వ్యక్తులకు ఆర్థిక సాయం కోసం సీఎం ఆర్ ఎఫ్ రూపదించబడింది. నిమ్స్ ఎంఎస్‌జె క్యాన్సర్ హాస్పిటల్ ప్రభుత్వ ఇఎన్టి హాస్పిటల్ వంటి నిర్దిష్ట ఆసుపత్రుల్లో చికిత్స కోసం లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసి) అందిస్తుంది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని వైద్య చికిత్సల కోసం డబ్బు ఖర్చు చేసిన వారికి సాయం చేస్తూ ఆత్మ బంధువుగా సీఎం మారింది. ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించగా 2024 జూలైలో ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

ఆపత్కాలములో అండగా..

పేదల వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించేందుకు సీఎం సహాయ అనేది ఎంతో దోహదపడుతోంది. తెల్లరేషన్ కార్డుదారులు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ఆరు నెలలలోపు ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మీసేవ దరఖాస్తు ఫారాలతో ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, ఫొటో ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, వైద్య ఖర్చుల బిల్లులు బ్యాంకు వివరాలు మొబైల్ నెంబర్ వంటి సరైన ధ్రువపత్రాలతో వివరాలను తెలంగాణ అధికారిక వెబ్ సైట్ లో నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం అవసరమైన పత్రాలను దరఖాస్తుతో జతచేసి ఎమ్మెల్యే, ఎంపీలకు సమర్పించాలి.

ఖరీదైన వైద్యానికి ఎల్‌వోసీ

అయితే వైద్యానికి ఎక్కువ మొత్తంలో అవసరమైనప్పుడు ఎల్‌వోసీ ఇస్తారు. నిమ్స్ ఎంఎస్‌జే, క్యాన్సర్ ఆసుపత్రి, ప్రభుత్వ ఇఎన్‌టీ ఆసుపత్రుల్లో చికిత్సల కోసం వెళ్లిన రోగులకు అయ్యే ఖర్చుల వివరాలు చెబితే ఈ ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను ఎమ్మెల్యేలు అందజేస్తారు.

జుక్కల్‌లో రూ.5.38 కోట్లసాయం: ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఎనిమిది మండలాల్లో 2,334 మంది బాధితులకు ప్రభుత్వం రూ.5.38కోట్ల ఆర్థిక సాయం అందజేసింది. పేదల వైద్యం కోసం ఆర్థిక సాయం అందించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుంది. బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం తగిన ధృవపత్రాలతో జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయాలి. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందజేయడానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌లో ఇద్దరు విద్యార్థుల ఎంపిక



వైష్ణవి



చంద్రకాంత్

మాచారెడ్డి, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ స్కీం)కు ఎంపికైనట్లు ఎంఈవో దేవేందర్‌రావు శుక్రవారం తెలిపారు. చుక్కాపూర్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు కర్రోల్ల వైష్ణవి, వై.చంద్రకాంత్ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభచూపి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను ఎంఈవో, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

గాంధారి : గాంధారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రాంచరణ్ అనే విద్యార్థి నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎస్)కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. గవర్నమెంట్ పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థుల కోసం ప్రతి ఏటా ఎన్ఎంఎంఎస్ పరీక్ష నిర్వహిస్తుంది. ఎన్ఎంఎస్ కింద ఎంపికైన స్టూడెంట్‌కు ఏడాదికి రూ.12 వేల స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తారు. ఇంటర్మీడియట్ పూర్తయ్యేవరకు మొత్తం రూ.48 వేలు నేరుగా విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో జమఅవుతాయన్నారు. రాంచరణ్‌ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శారద, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

లింగంపేట : మండలంలోని లింగంపేట బాలికల, బాలుర మోతె, లింగపల్లి ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఎంఈవో శౌకత్ అలీ తెలిపారు. లింగంపల్లి పాఠశాల నుంచి శ్రావణ్, లింగంపేట బాలికల ఉన్నత పాఠశాల నుంచి సౌమ్య, భవాని, మోతె నుంచి ప్రతీక్‌గౌడ్, మోతె నుంచి అఖిలేష్‌లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం నవంబర్‌లో నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఈ స్కాలర్ షిప్‌లు ఇస్తారని ఆయన తెలియజేశారు. ఈ పరీక్షను 8వ తరగతి చదివే విద్యార్థులను ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేసి 8వ తరగతి నుంచి ఇంటర్ వరకు 5సంవత్సరాల పాటు ప్రతీ ఏటా రూ.12వేలు స్కాలర్‌షిప్ అందజేస్తారని ఆయన తెలియజేశారు.

15న స్పాట్ కౌన్సెలింగ్

నసురుల్లాబాద్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న, మిగిలిన సీట్ల భర్తీ ఈనెల 15న స్పాట్ కౌన్సెలింగ్ ఉంటుందని, అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు తెలిపారు.

● **మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

నాచుపల్లి గిరిజన మినీ గురుకులాల్లో ఒకటోతరగతితో పాటు రెండో తరగతి నుంచి 5వ తరగతిలో మిగిలిన సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ రీజియన్ కో-ఆర్డినేటర్ గంగారాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన బాలికలు ఈ నెల 13లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్, రేషన్‌కార్డు, బోనాఫైడ్ జిరాక్స్ కాపీలను జత చేసిన దరఖాస్తులను సంబంధిత మినీ గురుకులాల్లో అందజేయాలని కోరారు. ఈ నెల 13న జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా పద్ధతిలో సీట్లను కేటాయిస్తారని పేర్కొన్నారు.

జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాసుల

బాన్సువాడటౌన్ , జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని యాకుత్‌పుర నియోజకవర్గంలోని సింగరేణి కాలనీలో శుక్రవారం నిర్వహించిన జైబాపు జైభీం జై సంవిధాన్ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో యాకుత్‌పుర ఇంచార్జి రవి రాజ్ , వైస్ చైర్మెన్ శ్రీను , దాస్ తదితరులున్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి



ఆస్పత్రిలో యోగా సాధనలో పాల్గొన్న నాయకులు

బాన్సువాడటౌన్ , జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 11న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆస్పత్రిలో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, రాబోయే యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు జంగం గంగాధర్ , దుద్దాల అంజిరెడ్డి , నార్ల ఉదయ్ , వైద్య సిబ్బంది తదితరులున్నారు.

పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులకు , సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యపరీక్షల అనంతరం కార్మికులకు పలు సూచనలు , సలహాలు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరిరాజు , వైద్యులు కీర్తి, శరత్ , నర్సులు , తదితరులున్నారు.

నేడు జగద్గురు నరేంద్రాచార్య మహరాజ్ రాక

మద్నూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : అనంత శ్రీ విభూషిత్ జగద్గురు రామానందాచార్య శ్రీ స్వామి నరేంద్ర చార్య మహారాజ్ శనివారం జుక్కల్ మండలంలోని దోస్‌పల్లీ తెలంగాణ ఉపపీఠానికి వస్తున్నట్లు భక్తులు తెలిపారు. శనివారం, ఆదివారం రెండు రోజులపాటు ఉప పీఠంలోని స్వామిజీ ఉంటారని భక్తుల సమస్యలకు మార్గదర్శం చేస్తారని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీసంఖ్యలో భక్తులు రానున్న దృష్ట్యా ఏర్పాట్లనును ముమ్మరం చేశారు. వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చెరువులో దూకి తల్లీకొడుకు ఆత్మహత్య

కామారెడ్డి టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామానికి చెందిన స్రవంతి (25), ఆమె కుమారుడు రుద్రేష్ (4)లు కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి చెరువులో దూకి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారని స్థానికులు తెలిపారు. స్రవంతి కుటుంబంలో కలహాలతో ఆత్మహత్య చేసుకుందని గ్రామస్తులు వివరించారు. ఈ సంఘటనపై దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

ఎలుకల మందు తాగి యువకుడి..

కామారెడ్డి టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది యువకడు ఆత్మహత్య చేసుకున్నట్లు దేవునిపల్లి ఎస్సై రాజు శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చిన్నమల్లారెడ్డికి చెందిన ముదాం సంజీవ్(34) మద్యానికి బానిసై ఎలాంటి పనిచేయకుండా నిత్యం భార్య సునీతతో గొడవ పడేవాడు. గత నెల 5న భార్యతో గొడవ పడి కొట్టడంతో పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లింది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఆయన తెలిపారు.

భూభారతి సదస్సులను వినియోగించుకోవాలి



దగ్గిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

సదాశివనగర్ , జూన్ 6(ఆంధ్రజ్యోతి): భూభారతి సదస్సుల ద్వారా భూసమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని దగ్గి, అమర్లబండ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విస్తీర్ణం, ఒకరి భూమి ఒకరి పేరున ఉన్న, కబ్జాలో ఉండి రికార్డులో లేకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న భూయజమానులు భూభారతి సదస్సులో ఫిర్యాదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని ఆయా గ్రామాలలో నెలకొని ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మండల తహసీల్దార్ దశరథ్ తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భాగంగా శక్రవారం మండలంలోని బూర్గుపల్లి, అంజనీ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా తహసీల్దార్ బూర్గుపల్లి సదస్సులో పాల్గొన్నారు. శుక్రవారం నిర్వహించిన రెవిన్యూ సద స్సులలో అంజనీ గ్రామంలో 03, బూర్గుపల్లి గ్రామంలో 18 దరఖాస్తులు వచ్చా యన్నారు. కార్యక్రమంలో డీటీ రవికాంత్, ఆర్ఐ అంజయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మద్నూర్ : భూ సమస్యల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని మద్నూర్ తహసీల్దార్ వెల్లడించారు. శుక్రవారం మండలంలోని లచ్చన్, సుల్తాన్‌పేట్‌లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిశీలించారు.

ఎల్లారెడ్డిరూరల్ : మండల పరిధిలోని మల్లయ్యపల్లి గ్రామంలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో గ్రామానికి చెందిన పలువురు రైతుల నుంచి వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు స్వీకరించారు. సదస్సులో తమ దృష్టికి వచ్చిన న్యాయమైన వినతులను క్షుణంగా పరిశీలించి న్యాయపరమైన వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : నస్రులాబాద్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సువర్ణ అన్నారు.. శుక్రవారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సువర్ణ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ బావయ్య, గిర్దావర్ వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండల ప్రజలు భూభారతి సదస్సులను వినియోగించుకొని భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని నాయబ్ తహసీల్దార్ హేమలత అన్నారు. శుక్రవారం జుక్కల్ మండలం నాగుల గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సులో ఆమె పాల్గొని ప్రజలతో మాట్లాడారు. రైతులు వారి వారి పట్టా భూములు ఎక్కువ తక్కువ ఉంటే రికార్డుల ప్రకారం భూమి వారి పట్ట పాస్ బుక్‌లో నమోదు చేశామని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న నాయబ్‌తహసీల్దార్

ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించండి

పెద్దకొడప్‌గల్ : జూన్ 12న తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభకానున్న నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. బడిబాట సందర్భంగా ఆయా గ్రామాలలో ఉపాధ్యాయలు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరాలంటూ తల్లిదండ్రులకు కోరారు. (కార్యక్రమం లో కాటేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రదానో పాధ్యాయులు బాల్‌రాజ్ పాల్గొన్నారు. నూతన విద్యా సంవత్సరానికి సంబందించిన పాఠ్యపుస్తకాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి కిషన్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతు తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యాబోధన చేసేందుకు గాను ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు రాములు, గోపాల్, ప్రదా నోపా ధ్యాయులు బాల్‌రాజ్ పాల్గొన్నారు

పిట్లం: మండలంలోని గోద్మెగాం, చిన్న కొడప్‌ల్ గ్రామాల సెక్టార్‌ల పరిధిలో శుక్రవారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట అంగ న్‌వాడి బాట కార్యక్రమంలో ర్యాలీ తీశామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అపర్ణ, సంగమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : ప్రతిపాఠశాలలో ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందెలా చూడాలని మండల విద్యాధికారి యూసుఫ్ తెలిపారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు విద్యార్థుల పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గోద్మెగాంలో బడిబాట ర్యాలీ దృశ్యం

దోమకొండ : మండలకేంద్రంతో పాటు సీతారాంపూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ డీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, దత్తాద్రి, శ్రీనివాసులు శర్మ, ప్రేమ్‌కుమార్, జ్యోతి,రామరాజు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజంపేట : మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బడిబాట గ్రామసభలు నిర్వహించినట్లు ఎంఈవో పూర్ణచందర్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.

మహమ్మద్‌నగర్ : మండలంలోని కోమలంచ గ్రామంలో గ్రామసభ నిర్వహించి బడిబాట కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలచందర్ తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పి స్తున్న సౌకర్యాలను వివరించడంతో పాటు పదోతరగతిలో 500లకు పైగా మార్కులు వచ్చిన విద్యార్థుల వివరాలను తెలిపారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బలరాంరెడ్డి, నాగభూషణం గౌడ్, పోతగౌడ్ పాల్గొన్నారు.

రామారెడ్డి : గిద్ద గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పలు సలహాలు, సూచనలు పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యా యులు మాణిక్యం, శ్రీను, రామస్వామి, శశికుమార్, సీఆర్‌పీ మహమూద్ పాల్గొన్నారు.

భిక్కనూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో రాజ్‌గంగారెడ్డి అన్నారు. భిక్కనూరు గ్రామ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయా లన్నారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ శ్రీనాథ్, గ్రామపంచాయతీ ఈవో మహేష్‌గౌడ్, ఏపీవో శ్రీనివాస్, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బాన్సువాడటౌన్ , జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పనులను పల్లెల్లో , పట్టణాల్లో ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ జనరల్ సెక్రెటరీగా అందె చిరంజీవి , వంకర్ ఉమేశ్ , ఉపాధ్యక్షులుగా గజ్జల మహేశ్ , కొట్టం రామకృష్ణ , కోనాల విజయలక్ష్మీ , గుడుగుట్ల అనిల్ , పట్టణ సెక్రెటరీగా హారిక , గరుజాల శివశంకర్ , సాయికుమార్ , వెంకటేశ్ , కోశాధికారిగా సిద్ది బాల్‌రాజ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బుర్నాపురం విఠల్ రెడ్డి , శ్రీకాంత్ , భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

మాచారెడ్డి : ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో పయనిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు బూస సురేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు అన్నారు. మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని సంకల్ప సకాహారంలో భాగంగా మండల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గంగారాం, బాల్‌చంద్రం, హారిక, భరత్, కిషన్‌గౌడ్, కళ్యాణ్‌గౌడ్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, హన్మండ్లు, చలపతి, వినోద్, చారీ, ప్రశాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సదాశివనగర్ : ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలతో భారతదేశ కీర్తి, ప్రతిష్ఠలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు కుంట రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడె రవీందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూంరావు, చక్రధర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు గంగాధర్‌రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాయిలు పాల్గొన్నారు.

మద్నూర్ : మద్నూర్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తెప్ప తుకారం తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా లూటే ప్రవీణ్, ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా దానెవార్ సంతోష్, లక్ష్మణ్ పటేల్, శివకుమార్ పటేల్, చంద్రకాంత్, సెక్రెటరీగఆ మాధవ్. కోశాధికారిగఆ జ్ఞానేశ్వర్‌లను, మండల ఇంచార్జి మల్లికార్జున్ దేశాయ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లబ్ధిదారులకు ఇంటి మంజూరుపత్రాల అందజేత

పెద్దకొడప్‌గల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్లం, బేగంపూర్ గ్రామాలలో శుక్రవారం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా మండల ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గూడులేని వారికి నీడ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ పేరిట ఇండ్లనిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకునే లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన విధంగా కొలతల ప్రకారం ఇండ్లను నిర్మిం చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సుదర్శన్, నాయకులు శ్యామప్ప పాల్గొన్నారు.



ఇంటి మంజూరుపత్రం అందజేస్తున్న అధికారి

నసురుల్లాబాద్ : కాంగ్రెస్ పార్టీ పాలనలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని దుర్కి సొసైటీ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దుర్కి గ్రామంలో అధికారులు, లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసుకొని ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేపట్టిన తర్వాత విడుతల వారీగా బిల్లులు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సరిత, నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా..!

(5వ పేజీ తరువాయి)

చేర్పించడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నప్పటికీ ఆచరణలో మాత్రం సాధ్యపడడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టిచెప్పాల్సి ఉన్న తూతూ మాత్రంగానే ప్రతీసారి చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు ఇలా వచ్చి అలా వెళ్ళి తమ సొంత వ్యాపారాలపై దృష్టి సారించడంతో విద్యార్థులకు సరైన బోధన అందడం లేదనే వాదనలు ప్రతీ సంవత్సరం బడిబాట చేపడుతున్న మిగిలిన ఉపాధ్యాయులకు ఎదురవడం చాలా ప్రాంతాల్లో కన్పిస్తోంది. కేవలం ప్రభుత్వ ఆదేశాలను మాత్రం చేపట్టి బడిబయట పిల్లలు సంవత్సరం పొడవున పాఠశాలల్లో విద్యను అభ్యసించేలా మాత్రం చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.

ఎమ్మెల్యే కోలుకోవాలని పూజలు



పూజలు నిర్వహిస్తున్న డోంగ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

మద్నూర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జుక్కల్ శాసనసభ్యులు గత నెల 30 నుంచి హైదరాబాద్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ మద్నూర్ మండల ముస్లిం కార్యకర్తలు మసీదుల్లో శుక్రవారం పురస్కరించుకొని నమాజ్ చేశారు. డోంగ్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాచన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలోనే ఎమ్మెల్యే పూర్తిగా కోలుకొని మన ముందుకు రావాలని వారు కోరారు. ప్రజల కోసం పాటుపడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే ఆరోగ్యంగా తిరిగి నియోజకవర్గం ప్రజల వద్దకు రావాలని కోరారు. కార్యక్రమంలో జావిద్ పటేల్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పరమేష్ పటేల్, గజానంద దేశాయి తదితరులు ఉన్నారు.

ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డిరూరల్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపూర్ నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు కురుమసాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పోచయ్య, ఉపాధ్యక్షులుగా మహేందర్, ప్రధానకార్యదర్శి పెంటయ్య, కార్యదర్శిగా చిరంజీవులు, కోశాధికారిగా పోచయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రాములు, బీసీ సెల్ అధ్యక్షులుగా సంతు, గ్రామ మహిళా అధ్యక్షురాలిగా సాయవ్వ, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, యువ నాయకులు రాజ్‌కుమార్, సాయిలు, పండరిలను గ్రామస్తుల సమక్షంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఫర్టిలైజర్స్ దుకాణాల తనిఖీ

రాజంపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం సీడ్స్ ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ సంచాలకులు అపర్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో టాస్క్‌ఫోర్స్ టీంలు సీడ్స్ దుకాణాలను పరిశీలించామని తెలిపారు. విత్తనస్టాక్‌ను రిజిస్టర్‌లో నమోదుచేయాలని తెలిపారు. మండలంలోని అన్ని దుకాణాలను టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సంజీవులు, రాజంపేట ఏవో శృతి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ కవిత

లింగంపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రాచీన మహిమాన్వితమైన మత్తడి పోచమ్మ ఆలయ నిర్మాణానికి తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎదురుగట్ల సంపత్‌గౌడ్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా శుక్రవారం రూ. 2లక్షలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్, గౌరవ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, కోషాధికారి మారుతి, కార్యవర్గ సభ్యులు బాలయ్య, సాయిరాం, నారాయణ, భైరయ్య, బాలకిషన్ సభ్యులున్నారు.

మెంగారంలో ఘనంగా బోనాలు

లింగంపేట, జూన్ 6 స(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మెంగారంలో శుక్రవారం యాదవులు దుర్గమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకుని గ్రామంలో వాడవాడల శోభాయాత్రగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాన్ని చల్లగా చూడాలని పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.

కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

కామారెడ్డిటౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): విధులకు గైర్హాజరు, మద్యం సేవించి వాహనం నడిపినందుకుగాను నిజాంసాగర్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న రాకేష్‌గౌడ్ అనే కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గురువారం ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం, మద్యం సేవించి ప్రయాణించడంతో తాడ్వాయి పోలీసు స్టేషన్ పరిధిలో వాహనంప్రమాదానికి గురికావడంతో చెక్‌చేయగా శ్వాస పరీక్షలో అధిక మద్యం తాగినట్లు నిర్ధారణ జరిగిందని తెలిపారు. పోలీసు ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన రాకేష్‌గౌడ్‌పై సంబంధించిన పోలీసు స్టేషన్ ఎస్ఐ నివేదిక పంపడం జరిగిందని తెలిపారు. నివేదిక ఆధారంగా సస్పెండ్ చేశామని తెలిపారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం



కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్పీ

దోమకొండ, జూన్ 6(ఆంధ్రజ్యోతి): ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఏఎస్పీ చైతన్య రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అంచనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరు సీసీ కెమెరాలను ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అందుకు దాతలు ముందుకు రావాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన మనోహర్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఐ సంపత్‌కుమార్, ఎస్సై స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - కరాటే కిడ్
ప్రియా 70 - ఖలేజా
ప్రియా 35 - సింగిల్

బాన్సువాడ

మహేశ్వరి - థగ్‌లైఫ్
వెంకటేశ్వర - శ్రీశ్రీ శ్రీ రాజావారు

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

